# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

REACHING NATIONS

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVIII | JUNE 2023 | NO. 07


పరిశుద్ధ గ్రంథము
దయతో ఈ వాక్యభాగమును
కంఠస్థము చేయండి
దేవుని స్తుతించుడి!
- కీర్తనలు 47 : 1-9

1. సర్వజనులారా, చప్పట్లు కొట్టుడి
   జయధ్వనులతో దేవునిగూర్చి ఆర్భాటము చేయుడి.
2. యెహెూవా మహెూన్నతుడు భయంకరుడు
   ఆయన సర్వభూమికి మహారాజై యున్నాడు.
3. ఆయన జనములను మనకు లోపరచును
   మన పాదముల క్రింద ప్రజలను అణగ్రదొక్కును.
4. తాను ప్రేమించిన యాకోబునకు
   మహాతిశయాస్పదముగా మన స్వాస్థ్యమును
   ఆయన మన కొరకు ఏర్పాటు చేసియున్నాడు.
5. దేవుడు ఆర్భాటముతో ఆరోహణమాయెను
   బూరధ్వనితో యెహెూవా ఆరోహణమాయెను.
6. దేవుని కీర్తించుడి కీర్తించుడి మన రాజును కీర్తించుడి
   కీర్తించుడి.
7. దేవుడు సర్వభూమికి రాజైయున్నాడు
   రమ్యముగా కీర్తనలు పాడుడి.
8. దేవుడు అన్యజనులకు రాజైయున్నాడు
   దేవుడు తన పరిశుద్ధ సింహాసనము మీద ఆసీనుడైయున్నాడు.
9. జనముల ప్రధానులు అబ్రాహాము యొక్క దేవునికి జనులై
   కూడుకొనియున్నారు. భూనివాసులు ధరించుకొను కేడెములు
   దేవునివి ఆయన మహెూన్నతుడాయెను.

## నూతన కాలమును కౌగలించుకొనుము లేక మీరు దానికి కలతలు అని నామకరణము చేయగలరు!

## EMBRACE THE NEW SEASON OR YOU CAN NAME IT AS DISTRACTIONS!

సహెూదరి. ఏంజెలిన్ సెల్వకుమారి



యెహెూషువా పుస్తకము నూతన యుగ ప్రారంభమును సూచిస్తుంది, ఇశ్రాయేలీయుల జీవితములో ఒక నూతన కాలము. ఇశ్రాయేలు చరిత్రలో గొప్ప నాయకులలో ఒక నాయకుడైన మోషే మరణము తరువాత, యెహెూషువా అతని యొక్క అనుచరుడుగా నియమించబడ్డాడు మరియు ఈ పనికి ఇతడు అన్ని విధముల సరిపోయినవాడు. అంగీకరించుటకు యెహెూషువాకు ఇది చాలా సుళువైన పిలుపు కాదు. అతడు మోషే చేత శిక్షణ పొందినప్పటికి మరియు బోధించబడినప్పటికి యెహెూషువా ఆలోచనలు ఏమై ఉంటాయో అని ఒకడు ఏ మాత్రము ఊహించలేడు. అతడు ఇశ్రాయేలీయులు ఏ విధముగా ప్రవర్తించారో మరియు మోషే పట్ల ఏ విధముగా ప్రవర్తించారో మరియు చివరిలో మోషే జీవితము ఏమైనదో తన కళ్లతో చూచాడు. ఈ విషయములు యెహెూషువాకు భయమును తీసుకొని వచ్చియుంటాయి. అయితే మోషే తన చేతులను అతనిమీద ఉంచి అధికారమును కొనసాగించుటకు నియమించాడు. ద్వితియోపదేశకాండము 34 : 9 సెలవిచ్చునదేమనగా,

మోషే తన చేతులను నూను కుమారుడైన యెహెూషువమీద ఉంచియుండెను గనుక అతడు జ్ఞానాత్మపూర్ణుడాయెను, కాబట్టి ఇశ్రాయేలీయులు అతని మాట విని యెహెూవా మోషేకు ఆజ్ఞాపించినట్లు చేసిరి.

...... తరువాయి భాగము 3 వ పేజీలో




ప్రతిధ్వనించు పిలుపు

## క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 5 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## from your dearly beloved brother...





### ...... మేము మా దేవునికి ప్రార్థనచేసి, వారి భయముచేత రాత్రింబగళ్లు కావలి యుంచితిమి

( నెహెమ్యా 4 : 9).

క్రీస్తునందు ప్రియమైన స్నేహితులారా!

మీకు సమాధానము కలుగునుగాక! మీరందరు చక్కగా నివసించి అభివృద్ధి పొందుదురు గాక. మేము మీ ప్రార్థన భాగస్వాములము. దయచేసి ఈ ఆర్టికల్‌ను ముగింపువరకు చదువుము.

దేవుడు మమ్ములను ఆశీర్వదించాడు. దేవుడు మాకు కావలసిన ఆరోగ్యమును, బలమును, కాపుదలను మరియు మాకు ఆదరణను అనుగ్రహించాడు మరియు మమ్ములను చూచుచున్నాడు. ప్రభువైన యేసుక్రీస్తు దయాళుడు. ఆయన మీతో ఎల్లప్పుడు ఉండును.

మీ మనస్సులో ఉంచుకొనవలసిన ప్రాముఖ్యమైన సమాచారము!

1. ప్రతిరోజు రాత్రి 10 గంటలకు మా ప్రార్థన సమయము! మీరు ఏ పట్టణములో లేక దేశములో ఉన్నప్పటికి అనగా ఎక్కడ ఉన్నప్పటికి, మీరు 10 గంటలకు ప్రపంచమంతట ఉన్న పిల్లలకొరకు, యౌవనస్థులకొరకు, స్త్రీ, పురుషుల కొరకు ప్రార్థించుమని కోరుకొనుచున్నాము ఏలయనగా వీరే భవిష్యత్తులో కాబోయే నాయకులు. మేము ఈ పరిచర్యను యౌవనస్థుల మరియు పిల్లల పట్ల శ్రద్ధగా పిలుస్తాము. ఈ పరిచర్య ద్వారా, దేవుడు అనేకులైన బాల బాలికలను ఆశీర్వదించుచున్నాడు. మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్ ద్వార మీరు ఈ సమాచారమును చూడగలరు మరియు భవిష్యత్తులో దేవుని స్తుతించగలరు. దయచేసి ఈ యూట్యూబ్ ఛానెల్‌ను Subscribe చేసుకొనుము. అప్పుడు మీరు సాక్ష్యములు, ప్రార్థన విన్నపములు మరియు క్లుప్త వర్తమానములను వినగలరు. దయచేసి మా మొబైల్ ఫోన్ వాట్సాప్ సంఖ్యలను మీరు జ్ఞాపకము ఉంచుకొనుము 91-98410 71858 మరియు 91-98412 71858 వీటిని శాశ్వతముగా మీ మొబైల్ ఫోన్‌లలో భద్రపరచుకొనుము. మేము ఈ రెండు మొబైల్ ఫోన్లను ఉపయోగించుచున్నాము. మీకు కృతజ్ఞతలు.

2. ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్‌నందు ప్రతిరోజు ఉదయము 5 గంటలకు 5 నిమిషముల దేవుని వర్తమానము మరియు ప్రార్థన కూడ వస్తుంది. ఈ వర్తమానములను పాస్టర్ యస్. శ్యామ్ సెల్వరాజ్ మరియు పాస్టర్ అలెక్స్ శ్యాంసన్ శ్యామ్ అను వారు అందిస్తారు. అవి క్రిందనున్న వాట్సాప్ సంఖ్యలలో అందుబాటులో ఉన్నాయి. 91- 98410 71858 మరియు 91-98412 71858. మీరు ఈ కార్యక్రమమును చూచినట్లయితే, మాతో ప్రత్యక్షముగా ప్రార్థన చేయు అవకాశమును పొందుకొందురు. ప్రపంచమంతటనుండి అనేకమంది ప్రజలు ప్రతిరోజు చూచి ఆశీర్వదించబడుచున్నారు. మీరు చేయవలసినది ఏమిటనగా, పైన ఉన్న ఫోన్ సంఖ్యలను శాశ్వతముగా మీ మొబైల్ ఫోన్‌లలో ఉంచుకొనుము. ఇది చాలా ప్రాముఖ్యమైనది.

3. మా గ్రామ ఉన్నత పాఠశాలయైన సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల చాలా వేగముగా పనిచేయుచున్నది. పాఠశాల పరిపూర్ణులైన విద్యావంతులు మరియు నిపుణత కలిగిన వారిచేత నడిపించబడుచున్నది. మేము ఉత్తమ విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను అక్కఱగా కలిగియున్నాము. దయచేసి దానియొక్క అభివృద్ధిని జ్ఞాపకము చేసుకొని దాని కొరకు ప్రార్థించుము.



St. Paul's Matriculation School Staff

### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

CHIEF EDITOR
Angeline Selvakumari Henry, M.A., M.Ed.
MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
ADMINISTRATION
Bro. N. Prakasam, M.A., General Manager
EDITORIAL BOARD
Sis. Jesy Veena Sam
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Dr. A. Richard Samuel, M.A., Ph.D.
Rev. Dr. K.R. Rajasekaran
EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858
CORE LEADERS
Bro. K. Puratchivendan
Dr. Rabinder Boaz, M.S.
Bro. A. Edward Durai
Bro. A. Alvin
Bro. K. Abraham
Sis. Dhanalakshmi Chinnaiah
E.mail ID
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com
YOUTUBE CHANNEL
Echo of His Call

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) Media Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

4. మా నెహెమ్యా బైబిల్ కళాశాల కోర్సులను హిందీ (రెసిడెన్షియల్ కోర్సు) మరియు తమిళము (సాయంకాల కోర్సు) లలో సమర్పిస్తుంది. ఈ బైబిల్ కళాశాలలో చెన్నై నుండి ఉత్తమమైన లెక్షరర్లు పనిచేయుచున్నారు. సరియైన దృష్టితో ప్రభువును సేవించుటకు మేము విధ్యార్థులను అక్కఅగా



*Nehemiah Bible College Meeting*

కలిగియున్నాము. వచ్చే అకాడమిక్ సంవత్సరము నకుగాను (2023-2024) తరగతులు జూన్ 5వ తేదిన ప్రారంభమగును. ప్రస్తుతము 30 మంది విధ్యార్థులు గ్రాడ్యుయేషన్ కొరకు సిద్ధముగా ఉన్నారు మరియు మిషన్ ఫీల్డులకు వెళ్లుచున్నారు.

నెహెమ్యా బైబిల్ కళాశాల 2023 జూన్ 03వ తేదిన దానియొక్క 24వ గ్రాడ్యుయేషన్ కార్యక్రమమును నిర్వహిస్తుంది.

5. గత నెలలో ( మే 2023) విరామ బైబిల్ పాఠశాల పిల్లలకొరకు అనేక ప్రదేశములలో నిర్వహించబడ్డాయి.

6. మన ప్రభువు యొక్క హస్తము మా ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికమీద నిలుచుచున్నది. ఈ పత్రిక 16 బాషలలో ముద్రించబడుచున్నది. మన ప్రభువు హస్తము మా సంఘములు, కరస్పాండెన్స్ బైబిల్ కోర్సులు, సువార్త ముద్రణాయంత్రము, పిల్లల పరిచర్య, యవ్వన పరిచర్య, వైద్య పరిచర్య మొదలగునవి. ఈ పరిచర్యలన్నిటిని బట్టి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించబద్ధులమై యున్నాము.

దేవుడు సువార్తతో ఈ పెద్ద ప్రపంచమును చేరుటకు మనకు దీనిని అప్పగించాడు. ఈ దర్శనమును కలిగియున్న అనేకమంది దేవుని సేవకులు మనకు కావాలి మరియు ఆర్థిక సహకారముతో ఈ పరిచర్యకు సహకరించు అనేకులైన దేవుని ప్రజలు కావాలి.

దయచేసి మా కొరకు ప్రార్థన చేయుము. మేము అనేమైన ఆత్మసంబంధమైన యుద్ధములను ఎదుర్కొనుచున్నాము. దేవుడు మాకు విజయమును ఇచ్చుచున్నాడు. మీకొరకు మేము కూడ ప్రార్థన చేయుచున్నాము.

ప్రేమించు మన ప్రభువైన యేసుక్రీస్తు మిమ్ములను దీవించునుగాక. ఆమేన్.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,
పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్
(+91) 98412 71858 / 98410 71858,
E.mail : samselvaraj333@gmail.com

1వ పేజి తరువాయి భాగము

అయినప్పటికి యెహెాషువా నిశ్చయతను కలిగియుండలేదు అని నేను అనుకుంటాను ఇందుకే దేవుడు యెహెాషువా మొదటి అధ్యాయములో మాటిమాటికి క్రింది విధముగా జ్ఞాపకము చేశాడు. నిబ్బరము కలిగి ధైర్యముగా ఉండుము,..... నేను మోషేకు తోడైయుండినట్లు నీకును తోడైయుందును.

దేవుడు మనలో కొందరిని మన జీవితము యొక్క నూతన కాలములోనికి పిలుచుచున్నాడు, మన పరిచర్యను కూడ నూతన కాలములోనికి పిలుచు చున్నాడు. అవును ప్రాచీనమైనదియే ఉత్తమమైనది. అయితే మనము మన జీవితము యొక్క నూతన కాలమును కౌగలించు కొనవలసిన వారమై యున్నాము. నేను జీవిత ముగింపులో దాదాపుగా ఉన్నాను కావున నా జీవితములో నూతన కాలము ఎక్కడ అని మనలో కొందరు చెప్పుచున్నట్లుగా నేను చూచుచున్నాను. బర్జిల్లయి యెనుబది సంవత్సరముల వయస్సు కలిగి దావీదుకు సహకారమును అందించాడు (2సమూయేలు 19:32). కావున మీరు ఇష్టపడుచున్నట్లయితే, దేవుడు మిమ్ములను జీవితములో నూతన కాలమునకు తీసుకొని పోతాడు.

నూతన కాలమును కౌగలించుకొనుట కొరకు మన జీవితములో ఉన్నటువంటి కొన్ని విషయములు తీసివేయబడునట్లు మనము అనుమతించాలి. మనము పాత దానినే పట్టుకొని ఉన్నట్లయితే, నూతన కాలములో మనకొరకు భద్రపరచబడిన దేవుని ఆశీర్వాదమును పూర్తిగా మనము ఆనందించలేకపోవచ్చును.

## చాలా ప్రాముఖ్యమైన ప్రకటన.

అననుకూల పరిస్థితుల వలన, అనేకమైన క్రైస్తవ మాసపత్రికలు ప్రచురించబడటము లేదు. ఈ పరిస్థితి మా ప్రతిధ్వనించు పిలుపు పత్రికలు కూడ ఎదుర్కొన్నాయి. ఎంతో కష్టపడి మరియు ప్రయాసపడి మేము మా మాసపత్రికలను పంపుతాము. అయితే తపాలా కార్యాలయమునకు సంబంధించివారు మాసపత్రికలను నిజముగా పంచుతు ఉండటము లేదు. వారు పంచిన తరువాత కూడ, కొంతమంది చదువరులు వాటిని తెరచి చదువడము లేదు.

కాబట్టి ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుటకు మీరు నిజముగా కోరుకొనుచు ఉన్నట్లయితే, దయచేసి వెంటనే మీ సరియైన చిరునామా, మొబైల్ నంబర్, మరియు మీ ఈ-మెయిల్ చిరునామా, వీటిని మీ టెలిఫోన్, లేక వాట్సాప్ లేక టెక్స్ట్ వర్తమానము లేక ఈ-మెయిల్ లేక తపాలా ద్వారా మాకు పంపించుము. మీకు మాసపత్రిక పంపించుటకు మేము ఏదో ఒక మార్గమును కనుగొందుము. మీ నూతన చిరునామాలు మాకు సరియైన సమాచారముతో పంపకపోయినట్లయితే, మేము మీకు ప్రతిధ్వనించు పిలుపు పత్రికను నిరంతరము పంపించుటకు సాధ్యపడదు. ఏ పరిస్థితిలోనైనా మీతో మా పరిచయమును వదలుకోవడానికి మేము ఇష్టపడటము లేదు. దయచేసి మాతో సహకరించుము.

మా చిరునామా :

ప్రతిధ్వనించుపిలుపు
10, Mohammed Abdullah 2nd Street, Chepauk. Chennai – 600 005.
Mobile No : +91-98410 71858, +91-98412 71858
Telephone No. (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766
E-mail : sam@echoofhiscall.org / echosamselvaraj@gmail.com.
YouTube Channel: Echo of His Call.

## 1. నూతన కాలము!

యెహోషువ 1:2 ఈ విధముగా ప్రారంభిస్తుంది, నా సేవకుడైన మోషే మృతిపొందెను కాబట్టి నీవు లేచి, నీవును ఈ జనులందరును ఈ యొర్దానునది దాటి నేను ఇశ్రాయేలీయులకిచ్చుచున్న దేశమునకు వెళ్లుడి.

ఈ విషయమును లోతుగా పరిశోధించుటకు నేను వెళ్లకమునుపు ఈ వచనములో కొన్ని పదాలను ప్రాముఖ్యముగా చూపించాలని కోరుకొనుచున్నాను.

నా సేవకుడైన మోషే మృతిపొందెను. పాతది గతించెను. వచనము సెలవిచ్చునదేమనగా ఇప్పుడు, ఇది నూతన కాలమునకు సమయము. మీ జీవితములోని మరొక కాలములో దేవుడు మీ కొరకు దేనినైతే ఉంచాడో దానిని కౌగలించుకొను సమయము ఇది.

మీ పరిచర్యను మరొక స్థాయికి మీరు తీసుకొనిపోవుటకు ఇది కాలము.

మీ కుటుంబము, మీ పిల్లలు మరియు మీ కుటుంబముపైన దేవుని అనుగ్రహము వచ్చు కాలము.

తరువాత కాదు....ఇదే కాలము అయితే ప్రశ్న ఏమిటనగా, మనము ఇష్టపడుచున్నామా? ఇప్పుడు అనుదానిని మనము గ్రహించుచున్నామా!!!

## 2. సిద్ధపడుము!

ఈ వచనములో నాకు ప్రాముఖ్యముగా కనిపించిన మరొక పదము ఏమనగా దేవుడు యెహోషువాకు సిద్ధపడుమని చెప్పుచున్నాడు. అనేకసార్లు మనము మొదటి మెట్టును తీసుకొనుటకు ఆలస్యము చేయుదము. మనము ఒకదానిని స్పష్టముగా చూడక పోయినట్లయితే, మనము ముందు అడుగు వేయుటకు కోరుకొనము. దీనిని చదువుచున్న మీలో ఎంతమంది దేవుడు మీ జీవితములో మరొక కాలములోనికి తీసుకొనిపోవుటకు ఎదురు చూచుచున్నారో నాకు తెలియదు, ముందు అడుగును తీసుకొనుటకు దేవుని జవాబు కొరకు ఎంతమంది వేచియున్నారో నాకు తెలియదు.

ప్రియమైన స్నేహితులారా ఇప్పుడే కాలము! అయితే ప్రశ్న ఏమిటనగా నీవు దానిని కౌగలించుకొనుటకు మీరు సిద్ధముగా ఉన్నారా? మరొక అడుగును ముందుకు వేయుటకు విశ్వాసముతో మనలను మనము అభివృద్ధి పరచుకొనవలయును. మిమ్ములను ఏది వెనుకకు లాగుచు ఉన్నదో దానిని గురించి ఆలోచించుము! నీకు కావలసినదంత దేవుని వాగ్దానము. దేవుని మాటలు లేకుండ కదలడానికి ఎంతమాత్రము ఆలోచించవద్దు, అయితే దేవుడు తన మాటను తన వాగ్దానమును ఇచ్చినట్లయితే, ఆలస్యము చేయవద్దు. అడుగును వేయుము. మన జీవితము చిన్నది, దేవునికొరకు ఏమి చేశామో అది శాశ్వతముగా నిలబడుతుంది. మీరు దేని కొరకు ఎదురుచూచుచున్నారు, ముందుకు వెళ్లుటకు మిమ్ములను మీరు సిద్ధపరచుటకు ఇది సమయము. ముందుకు వెళ్లుటకు మీరు నిర్ణయము తీసుకొన్నప్పుడు, మీ కొరకు సమస్తము సమకూరును. యెహోషువ 3 : 13 లో మనము ఈ విధముగా చదువుకుంటాము.

సర్వలోకనాథుడగు యెహోవా నిబంధన మందసమును మోయు యాజకుల అరకాళ్లు యొర్దాను నీళ్లను ముట్టగానే యొర్దాను నీళ్లు, అనగా ఎగువనుండి పారు నీళ్లు ఆపబడి యేకరాశిగా నిలుచును.

మీరు మొదటి మెట్టు తీసుకొన్న వెంటనే, నది, నీ యెదుట ఉన్న అడ్డుకట్ట మీకు దారిని అనుగ్రహించును. కాబట్టి మీరు సిద్ధముగా ఉన్నారా?

## 3. దాటుటకు!

దేవుడు యెహోషువాతో, ఇదే అనుకూల సమయము, సిద్ధముగా ఉండుము- దాటుటకు.

దాటుట అనేది ఒక పద్ధతి. ఇది ఒకసారి జరిగేది కాదు. మీరు కొన్ని పరిస్థితుల ద్వారా మరియు తెలియని మార్గముల ద్వార నడువవలసి వచ్చును, కొన్నిసార్లు అది జ్ఞానముతో కూడినదిగా కూడ అనిపించదు. ఇశ్రాయేలీయులకు దేవుడు చెప్పినదేమనగా, యొర్దాను నదిని దాటుము. వారు ఏ విధముగా యొర్దాను నది దాటుదురు? మానవ మనస్సునకు అది చక్కగా అనిపించదు. నా ప్రియమైన స్నేహితులారా, దేవుడు మీకు వాగ్దానమును ఇచ్చినప్పుడు, మీరు మీ ఆత్మ సంబంధమైన కన్నుల ద్వార చూచుటకు ప్రారంభము చేయాలి, అంతేకాని శరీరసంబంధమైన కన్నులతో కాదు, మనము చాలా దూరము చూడటానికి సాధ్యము కాదు.... మనము కేవలము నీటిని మాత్రమే చూస్తాము, మరియు అలలు లేస్తు తీరమును కొట్టడమును చూస్తాము. నీరు దుముకడము ద్వార అది మనకు భయమును పుట్టిస్తుంది. నదిని దాటుటకు మీరు సామర్థ్యులు అయ్యే మార్గమే లేదు. అయితే మనము మన ఆత్మసంబంధమైన కన్నులతో చూచుటకు ప్రారంభము చేసినట్లయితే, మన ఊహలకు మించి దేవుడు ఏమి చేయగలడో మనము చూచుటకు సామర్థ్యులము అవుతాము. ఎఫెసీ.... 3 : 20. బైబిలులో నాకు ఇష్టమైన వచనము. ఈవిధముగా చెప్పబడినది, దేవుడు మానవజాతికి ఇచ్చే గొప్ప వరములలో ఒకటి ఊహించడము. ఒక వ్యక్తి తాను కోరుకొనినదానిని ఏ సమయములోనైనా ఊహించగలడు. ఒక వ్యక్తి ఊహలకు పరిమితి లేదు ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలో నేను చూచునది ఏమనగా దేవుడు తన పిల్లలను ఆశీర్వదించాలని కోరుకొన్నప్పుడు మరియు ఆయన తన పిల్లల జీవితములో తాను కోరుకొనినది నెరవేర్చాలని కోరుకొన్నప్పుడు నా దేవుడు సవాలుగా చెప్పుచున్నది ఏమిటనగా ఊహకూడ పరిమితిలేదు, సమయము లేదు మరియు ముగింపులేదు.

...... తరువాయి భాగము 6వ పేజీలో


నెహెమ్యా బైబిల్ రెషిడెన్షియల్ / సాయంకాల కళాశాల,

వెలచెర్రి / చేపక్ మరియు సంతోషపురమ్, చెన్నై.

మీడియమ్: హింది /తమిళ్

ECHO OF HIS CALL 1968-2018 REACHING NATIONS

Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ECHO OF HIS CALL Estd.: 1969

సభ్యత్వముకొరకు రిజిష్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

Certificate in Theology : One year
Diploma in Theology : Two years

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

✶ ONLINE CLASSES ARE AVAILABLE ✶

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## జూన్ 19 2023 నుండి జూలై 18 2023 వరకు

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## దేవుడు తన పనిలో ఉన్నాడు!

### స్తుతించుట కొరకు విషయాలు

**జూన్ 19** : 2023 జూన్ 03వ తేదిన నిర్వహించబడిన మా నెహెమ్యా బైబిల్ కళాశాల గ్రాడ్యుయేషన్ కార్యక్రమమును ఆశ్చర్యకరమైన విధముగా ఆశీర్వదించినందుకు దేవుని స్తుతించుడి.

**జూన్ 20** : 2023 మే 10వ తేదిన మా నెహెమ్యా బైబిల్ కళాశాల పాత విధ్యార్థుల కార్యక్రమమును ఆశీర్వదించినందుకు దేవుని స్తుతించుడి.

**జూన్ 21** : నెహెమ్యా బైబిల్ కళాశాల అకాడమిక్ సలహాదారునిగా నియమించబడిన మా గౌరవనీయులైన రెవరెండ్. పాల్ ఎబినేజరుగారితో కలసి మమ్ములను ఆశీర్వదించినందుకు దేవుని స్తుతించుడి.

**జూన్ 22** : ప్రతిదినము రాత్రి 10 గంటలకు ప్రపంచ వ్యాప్తముగా ఉన్న యౌవనస్థులు మరియు పిల్లల కొరకు ప్రార్థించుటకు యౌవనస్థులు మరియు పిల్లలకొరకు Global Vision for Youth and Kid Care ప్రారంభము చేయుటకు దేవుడు మాకు సహాయము చేసినందుకు ఆయనను స్తుతించుడి.

**జూన్ 23** : మా ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను 16 భాషలలో సమయానికి ప్రతిసారి ప్రచురించుటకు మాకు సహాయము చేయుచున్న సమర్పణ కలిగిన ఉపసంపాదకులను దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

**జూన్ 24** : రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాల కొరకు విద్యార్థులను సంపాదించుకొనుటలో మా ప్రయత్నములను ఆశీర్వదించినందుకు దేవుని స్తుతించుడి.

**జూన్ 25** : 1969 నుండి మాసపత్రిక పరిచర్యలో మా సమర్పణను దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

**జూన్ 26** : సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల కొరకు నూతన విధ్యార్థులను పొందుకొనుటలో మా కార్యాలయము మరియు పాఠశాల సిబ్బంది ప్రయత్నములను ఆశీర్వదించినందుకు దేవుని స్తుతించుడి.

**జూన్ 27** : మా శ్రేయోభిలాషుల యొక్క ప్రార్థన మరియు ఆర్థిక సహకారములను ఆశీర్వదించినందుకు దేవుని స్తుతించుడి.

**జూన్ 28** : మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల బైబిల్ కళాశాల మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలను 2022-2023వ అకాడమిక్ సంవత్సరమును విజయవంతముగా పూర్తిచేసుకోవడానికి సహాయము చేసినందుకు దేవుని స్తుతించుడి.

**జూన్ 29** : ప్రతిధ్వనించు పిలుపు ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలోని విశ్వాసులు మరియు నాయకులను ఆశీర్వదించినందుకు దేవుని స్తుతించుడి.

**జూన్ 30** : మా ప్రధాన మరియు శాఖ సంఘములచేత నిర్వహించబడిన విరామ బైబిల్ పాఠశాలను ఆశీర్వదించినందుకై దేవుని స్తుతించుడి.

**జూలై 01** : మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబములను బట్టి దేవుని స్తుతిండుడి.

**జూలై 02** : మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ వర్తమానములను తమిళము, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ భాషలలో ఆశీర్వదించుచున్నందుకు దేవుని స్తుతించుడి.

**జూలై 03** : సంస్థను ఇంతవరకు విజయవంతముగా నడిపించుటకు మా ప్రయత్నములను సఫలము చేసినందుకై దేవుని స్తుతించుడి.

### ప్రార్థించుటకొరకు విషయాలు

**జూలై 04** : ఆఫ్రికా దేశములోని సుడాన్ నందు నెలకొన్న రాజకీయ అశాంతి తగ్గించబడునట్లు ప్రార్థించుము

**జూలై 05** : మా సీనియర్ పాస్టరైన యస్. శ్యామ్ సెల్వరాజ్ తన జీవిత చరిత్రను వ్రాయుటలో దేవుడు ఉత్తమముగా నడిపించునట్లు నిరంతరము ప్రార్థించుము.

**జూలై 06** : మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులను సమస్త కీడులనుండి దేవుడు నిరంతరము కాపాడునట్లు ప్రార్థించుము.

**జూలై 07** : ప్రపంచవ్యాప్తముగా ఉన్న అన్ని డినామినేషన్ సంఘములలో ఉజ్జీవము వచ్చునట్లు ప్రార్థించుము.

**జూలై 08** : మా ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యలకు అధిక సమర్పణ కలిగిన పనివారిని తీసుకొనివచ్చుటకు ప్రార్థించుము.

**జూలై 09** : కోవిడ్ యొక్క నూతన రకములు మరియు అంటువ్యాధులు తీసివేయబడునట్లు ప్రార్థించుము.

**జూలై 10** : ఈ తరములో ఉన్న పిల్లలు మరియు యౌవనస్థులకొరకు ప్రార్థించుటకు ప్రారంభించిన యౌవనస్థులు మరియు పిల్లలకొరకు Global Vision for Youth and Kid Care నందు అనేకులు వారి పేర్లను నమోదు చేసుకొనుటకు ప్రార్థించుము.

**జూలై 11** : వారి కుటుంబములలో యౌవనస్థులు మరియు పిల్లలను సరియైన రీతిలో పెంచుటకు తలిదండ్రులకు కావలసిన దైవిక నడుపుదల కొరకు ప్రార్థించుము.

**జూలై 12** : సువార్త వినని ప్రజల మధ్య సువార్తను ప్రకటించుచున్న మిషనరీల దైవిక కాపుదల కొరకు ప్రార్థించుము.

**జూలై 13** : మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలయొక్క 2023-2024వ అకాడమిక్ సంవత్సరమునకు గాను అర్హత కలిగిన విద్యార్థుల ప్రవేశము విషయమై ప్రార్థించుము.

**జూలై 14** : 2023-2024వ అకాడమిక్ సంవత్సరమునకుగాను మా సెయింట్ పాల్ మెట్రిక్యులేషన్ పాఠశాలకు నూతన విధ్యార్థుల ప్రవేశము కొరకు ప్రార్థించుము.

**జూలై 15** : ప్రపంచవ్యాప్తముగా నిర్వహించబడిన విరామ బైబిల్ పాఠశాలల సమయమున రక్షింపబడిన యౌవనస్థులు మరియు పిల్లల కొరకు ప్రార్థించుము.

**జూలై 16** : మత్తు పదార్థములకు బానిసలైన పిల్లలు మరియు యౌవనస్థుల విడుదల కొరకు మరియు పాఠశాలలకు మరియు కళాశాలలకు క్రమముగా వెళ్లని వారి కొరకు ప్రార్థించుము.

**జూలై 17** : ఈ నెలలోని ఆర్థిక అక్కఱలన్నిటిని తీర్చునట్లు ప్రార్థించుము.

**జూలై 18** : భయపెట్టే వ్యాధులు మరియు నిరాశలతో ప్రపంచమంతట బాధింపబడుచున్న ప్రజల విడుదల కొరకు ప్రార్థించుము.

4వ పేజి తరువాయి భాగము

మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించు వాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవునికి..... మహిమ కలుగునుగాక. ఆమేన్ (ఎఫెసీ 3 : 20).

ఆయన సెలవిచ్చునదేమనగా ఊహించు దానికంటే అత్యధికముగా చేయగల దేవుడు. ఆమేన్! అది యేసుక్రీస్తు యొక్క శక్తియై ఉంటున్నది. మీరు ఇంకా ఆయనను గూర్చి ఎరుగనివారైనట్లయితే , ఆయన మీ కొరకు ఏమి చేయగలరో ప్రయత్నించి చూడుము. మీరు విశ్వాసమును కలిగియున్నట్లయితే, మీరు అడుగు వాటన్నికంటెను, ఊహించు వాటన్నిటికంటెను అత్యధికముగా చేయ గలడు.

ఏదో ఒకటి చేయుటకు దేవుడు నిన్ను అడుగుచున్నట్లయితే, అది జ్ఞానముతో కూడినదని అనిపించకపోయినప్పటికి, దానిని చేయుము. ఏలయనగా ఆయన దేవుడు మనము అడుగువాటన్నిటికంటెను ఊహించు వాటన్నిటికంటెను అత్యధికముగా చేయ గలడు. అట్లయితే బాధపడుట దేనికి? యోబు పుస్తకము చాలా అందముగా సెలవిచ్చునదేమనగా, ఆయన పరిశోధింపజాలని మహాకార్యములను లెక్కలేనన్ని అద్భుత క్రియలను చేయువాడు ( యోబు 5 : 9).

మనము చేయవలసినది ఏమనగా దేవుడు మనకు ఇవ్వబోవు దేశమునకు వెళ్లుటకు మనలను మనము సిద్ధపరచుకోవాలి. ఇదే సరియైన కాలము దేవుడు మిమ్ములను తీసుకొని వెళతానేని వాగ్దానము చేసిన స్థలమునకు వెళ్లుటకు పరిస్థితులవైపు, ఆర్థిక పరిస్థితులవైపు, కుటుంబ పరిస్థితివైపు, అర్హతలవైపు, అనుభవములు, ఆరోగ్యము, వయస్సు, మీ లింగము అను వీటన్నిటివైపు చూడవద్దు. మన దేవుడు వీటన్నిటిని అధిగమించి కార్యములు చేయగలడు. అయితే ఇప్పుడు విషయము ఏమిటనగా మీరు ఇప్పుడు సిద్ధముగా ఉన్నారా?

నేను ఎక్కడ నిలబడ్డానో ఎరుగుదును మరియు దేవుడు నన్ను ఎక్కడికి తీసుకొని వెళ్లటానికి కోరుకొనుచున్నాడో నేనెరుగుదును. అయితే అది ఏమిటి? ఎ పాయింట్ నుండి బి పాయింట్‌కు వెళ్లుటకు ఇది నన్ను ఆపుతుంది, నేను వెళ్లాలి అనుకొనుచున్నది ఇక్కడికే అని ఎరిగి. దీని కొరకుగాను, నేను మత్తయి సువార్త 13వ అధ్యాయమును చూడాలని కోరుకొనుచున్నాను. ఇది చాలా ప్రసిద్ధిగాంచిన సండేస్కూల్ కథ. విత్తువానిని గూర్చిన కథ. ఒక మనుష్యుడు విత్తనములు విత్తుటకు బయలుదేరాడు మరియు అవి నాలుగు వేరువేరు నేలలలో పడినట్లు మనము ఎరుగుదుము. మీరు ఎటువంటి నేలలో పడ్డారని నేను మిమ్ములను అడిగినట్లయితే, అనేకులు మంచి నేలలో అని సమాధానము చెబుతారు. కనీనము మనమందరము అలాగున ఉండుటకు కోరుకోవాలి. అది మన కోరికయై ఉండాలి అయితే నిజస్థితి వేరుగా ఉండగలదు. మన జీవితము మరియు మనము ఫలించు ఫలము సరియైన సమాధానమును ఇస్తుంది. ఎల్లప్పుడు ఎదురుచూడటానికి మరియు నిజస్థితికి మధ్య చాలా ఖాళీ ఉంటుంది. ప్రస్తుతము 12 సంవత్సరముల వయస్సులో ఉన్న నా కుమారుడు ఉత్తమమైన మరియు మర్యాదస్థుడైన పుట్‌బాల్ ఆటగాడు. దానిని బట్టి దేవుని స్తుతించుచున్నాను. ఏది ఏమైనా అతడు 6 సంవత్సరముల వయస్సులో ఉన్నప్పుడు అనగా పుట్‌బాల్ ఆడుటకు ప్రారంభము చేసినప్పుడు, అతని శిక్షణా తరగతులలో ఒకదానికి నేను వెళ్లాను. నా కుమారుడు బంతికి దగ్గరగా వచ్చి దానిని కొట్టి ఎంత ఎత్తుగా వెళ్లినదో చూచుటకు ప్రారంభము చేశాడు. బంతి ఇక్కడ పడియుండాలి తరువాత నేను నేలను చూచినప్పుడు, బంతి కొన్ని సెంటిమీటర్లు దూరముగా కదిలినది. ఏ విధముగా స్పందిచాలో నాకు అర్థముకాకుండ ఉండెను. చిరునవ్వుతో నా కుమారుడు నా దగ్గరకు వచ్చి నన్ను అడిగాడు. నా తల్లి నా ఆటను చూచుచున్నందుకు నేను ఎంతగానో గర్వపడుచున్నాను, అమ్మా, నీవు నేను బంతిని కొట్టడము చూచావా? నా కుమారుడా ..... నీవు బంతి చాలా గట్టిగా కొట్టావు అని నిజాయితీ చెప్పాలా లేక కుమారుడిని ప్రోత్సహించు తల్లిగా అనగా అనుకూలముగా మాట్లాడే తల్లిగా ప్రవర్తించాలో? నాకు తెలియకుండ ఉండెను. తుదకు, అందరు తల్లులు చేసే పనినే నేను చేశాను! నేను ఈ విధముగా చెప్పాను, నా కుమారుడా, నీవు బంతిని ఎంతో చక్కగా కొట్టావు అది చాలా ఆశ్చర్యము! నేను అతని ముఖములో అమూల్యమైన చిరునవ్వును చూడగలిగాను. హాహాహా అనే చిరునవ్వును! వాస్తవ స్థితినుండి అతని నిరీక్షణ వేరైయున్నది.

అదే ప్రకారము, మనము అందరముమంచి నేలలో పడియుండాలని కోరుకుంటాము. దేవునికి స్తోత్రము! అయితే వాస్తవస్థితి ఏమిటి? కేవలము మీకు మీరే సమాధానము చెప్పుడి.

మత్తయి 13:4 సెలవిచ్చునదేమనగా విత్తువాడు విత్తనములు విత్తుచుండగా కొన్ని త్రోవప్రక్కను పడెను పక్షులు వచ్చి వాటిని ఎత్తికొనిపోయెను. విత్తనము త్రోవప్రక్కను పడినప్పుడు.... పక్షులు వచ్చి వాటిని ఎత్తికొని పోయాయి.

19వ వచనములో యేసు తన శిష్యులకు ఉపమానము యొక్క భావమును వివరించాడు.

మత్తయి 13 : 19 ఎవడైనను రాజ్యమును గూర్చిన వాక్యము వినియు గ్రహింపక యుండగా, దుష్టుడు వచ్చి వాని హృదయములో విత్తబడినదానిని యెత్తికొనిపోవును, త్రోవప్రక్కను విత్తబడినవాడు వీడే.

ఈ వచనములో నేను రెండు విషయాలమీద మాట్లాడాలని అనుకొనుచున్నాను. మనము ఎక్కడ ఉండాలని దేవుడు కోరుకొనుచున్నాడో అక్కడికి వెళ్లడానికి ఏదైతే ఆపుతుందో దానిని అర్థము చేసుకొనుటకు దేవుడు మనకు సహాయము చేయునుగాక.

మొదటి నేలను గురించి యేసుక్రీస్తు వివరించుచున్నప్పుడు, ఆయన సెలవిచ్చిన దేమనగా, దుష్టుడు వచ్చి విత్తనమును ఎత్తికొనిపోవును. మన హృదయములలో, మన జీవితములో దేవుని మాట కార్యమును చేయకమునుపే దుష్టుడైన సాతాను వచ్చి విత్తనమైన దేవుని వాక్యమును ఎత్తికొనిపోవును. వాస్తవముగా ఇది ఏ విధముగా సంభవిస్తుంది?

నేను ఒక కథను చెబుతాను, అది ఊహకల్పితమైన కథ. ఒకరోజు సాతాను తన అనుచరులందరు వచ్చి తన సామాగ్రి గదిని దర్శించి దేవుని చిత్తమును నెరవేర్చకుండ ప్రజలను దారి మళ్లించే వస్తువులను కొనుక్కొనుమని వస్తువులన్నిటిని సిద్ధపరచాడు. ప్రతి వస్తువు క్రింద దాని ఖరీదు ఎంతో వ్రాయబడియున్నది. నరహత్య, అన్యాయము, దొంగతనము, వాయిదా వేయటము, అబద్ధములు మొదలగునవి. అయితే రెండు వస్తువులు చాలా చాలా చిన్నవి అయినప్పటికి చాలా చాలా ఖరీదుతో కూడినవై ఉండెను. మన జీవితములలో సాతాను ఉపయోగించు అత్యంత ప్రాధాన్యతమై సాధనము ఏదని మీరు ఆలోచిస్తారు? నిరుత్సాహము మరియు కలత?

కలత అనేది మనలను దారి తప్పించుటకు సాతాను ఉపయోగించు అత్యంత శక్తివంతమైన సాధనములలో ఒకటి, మరియు మన జీవితములలో దేవుని ప్రణాళికను నెరవేర్చకుండ మనలను నాశనము చేయునది. దేవుని చిత్తమును నెరవేర్చుటకు మనలను మనము సిద్ధపరచుకొనకపోతే సాతాను ప్రణాళికను నెరవేర్చుటకు మనలను మనము సిద్ధపరచుకొనుచున్నామని మనము జ్ఞాపకము ఉంచుకోవాలి. ఇతర మాటలలో, మీరు దేవుని చిత్తములో లేకపోయినట్లయితే, సాతాను చిత్తములో ఉన్నారని అర్థము చేసుకోవాలి. దీనిని అంగీకరించుట చాలా కష్టమని నేను ఎరుగుదును!

మీరు ప్రభువు యొక్క పరిచర్యను చేయుచు ఉండవచ్చును. అయితే ప్రశ్న ఏమిటనగా దేవుని చిత్త ప్రకారముగా చేయుచున్నావా? మీరు దేవుని కొరకు పరిచర్య చేయుచున్నావా లేక దేవునితో పరిచర్య చేయుచున్నావా? ఈ ప్రశ్నను మనమందరము వేసుకోవలసిన అవసరము ఉన్నది. అనేకసార్లు నన్ను కూడ చేర్చుకొని, మనము ఏమి చేసినను పరిచర్యలో అది దేవుని చిత్తమని ఆలోచిస్తాము. ఇది సరికాదు. ఇది తప్పు. దేవుని చిత్తమును అర్థము చేసుకోకుండ, నూతనమైన ఏ విషయములోనికి ప్రవేశించవద్దు. వాగ్దానము కొరకు దేవుని అడిగి దానిని ఆచరించుటకు ప్రారంభము చేయుము.

దేవుని చిత్తమునుండి మనలను ప్రక్కకు తొలగునట్లు చేసేదే కలత!

కలత అని నేను చెప్పినప్పుడు, మీరు సులువుగా గుర్తించే మార్గములో అది రాదు. సాతాను ఎల్లప్పుడు చురుకైనవాడు, రహస్యముగా పనులుచేయువాడు మరియు కపటముతో కూడినవాడు. మీరు ఎదిరించుటకు కష్టపడేవిధముగా అతడు కలతను తీసుకొని వస్తాడు.

ఆదికాండము 3:6వ వచనము సెలవిచ్చునదేమనగా, హవ్వ పండును చూచినప్పుడు అది కన్నులకు రమ్యముగా ఉండెను.... ఆ వృక్షము ఆహారమునకు మంచిది మరియు దాని పండు అందమైనదిగా కనిపించెను, మరియు వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండెను, ఆమె ఆ వివేకమును కావాలని కోరుకొన్నది. పండు కన్నులకు అందమైనదిగా కనిపించినది.

అది మంచిదియు, అందమైనదియు, వివేకమిచ్చునదియు మరియు రమ్యమైనదియు అన్నిటికి మించి ఆమె వివేకము కావాలని కోరుకొనినది. వీటిలో ఏదైనను చెడ్డదా? వీటిలో ఏదైనను సాతాను నుండి వచ్చినట్లు కనిపిస్తుందా? ప్రతి ఒక్కరు కావాలని కోరుకొనునవి ఇవియే కావా? ఇవి కలతలుగా కనిపిస్తాయా?

అందమైనదిగా, రమ్యమైనదిగా, వివేకమిచ్చునదిగా అను వీటివలన ఇబ్బంది ఏమిటి? ఇది ఏ విధముగా కలతకు దారితీస్తుంది?

అయితే అది కలతయే అని మనము చివరికి గుర్తించగలము- మానవజాతియంతయు పతనము చెందునట్లు ఇది నడిపించియున్నది. జ్ఞాపకముంచుకొనవలసినదేమనగా, కలతలు చాలా ఆకర్షణీయమైన రూపము, ఆకారము, రంగు మరియు కన్నులకు అందముగా కనిపిస్తు వస్తాయి. అది యథార్థముగా మంచిదే. ఏది ఏమైనా, దేవునివైపునుండి నిన్ను ఏదైతే దారి మళ్ళిస్తుందో, అప్పుడు నీవు దానిని జాగ్రత్తగా గమనించవలసినవారై యున్నారు.

నేను ఇందులో బలముగా ఉన్నానని నీవు ఎరిగి, చెప్పినట్లయితే, దాని విషయములో జాగ్రత్తగా ఉండుము. అదే విషయములోనే సాతాను మిమ్ములను గట్టిగా కొట్టును. పేతురు యేసుక్రీస్తుతో, నేను మీతో కూడ చావనైన వచ్చెదను అని చెప్పాడు. పేతురు ఆ విషయములో చాలా బలముగా ఉన్నానని చెప్పాడు. యేసు పట్ల తన ప్రేమ చాలా బలమైనది కాబట్టి దానినుండి ఏది కూడ తనను వేరుచేయలేదని అనుకున్నాడు. అయితే ఉదయము కాకమునుపే మూడుసార్లు నేను ఎరుగను అని చెబుతావని యేసుక్రీస్తు అతనితో చెప్పాడు.

ప్రియమైన స్నేహితులారా, మీరు ఏ విషయములో బలవంతులు అని అనుకుంటారో ఆ విషయములో , మీ జీవితములోని ప్రతి విషయములో, మీ పిల్లలు, మీ కుటుంబము, మీ పని, మీ పరిచర్య, మీ పిలుపు, మీ అభిషేకము అను మొదలగువిషయములలో మిమ్మును మీరు పరీక్షించుకోవాలని నేను కోరుకొనుచున్నాను. మార్గమునందు ప్రతి అడుగులో మనము దేవుని బలమును అవసరతగా కలిగియున్నాము, లేకపోతే, మనము కలత చెంది దేవుడు మన జీవితములలో ఉంచిన దానిని పోగొట్టు కుంటాము.

ఏలయనగా సాతాను గర్జించు సింహమువలె ఎవరిని, ఎప్పుడు మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు. 1 పేతురు 5 : 8వ వచనము సెలవిచ్చునదేమనగా నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి.

అంప్లిఫైడ్ వర్షన్ ఆఫ్ ద బైబిల్ సెలవిచ్చునదేమనగా, మితముగా ఉండుము మరియు క్రమశిక్షణ కలిగియుండుము. మెలకువగా ఉండుము. అన్ని సమయాలలో జాగ్రత్తగా ఉండుము- ఏలయనగా సాతాను- తిరుగుచున్నాడు, వెదకుచున్నాడు గర్జించు సింహమువలె చుట్టు విహరిస్తున్నాడు.... ఆకలితో ఉన్న సింహమువలె ఎవరిని మ్రింగదునా అని తిరుగుచున్నాడు.

నేను మీ భుజములను మృధువుగా తట్టి, లెమ్ము అని చెప్పాలని కోరుకొనుచున్నాను! ఇది మిమ్ములను మేలుకొలుపు పిలుపు! జాగ్రత్తగా ఉండుము! నిబ్బరమైన బుద్ధి గలిగి మెలకువగా ఉండుము. ఇతర విషయాలను ప్రక్కనపెట్టి దేవునిమీద మాత్రమే వచ్చే కొన్ని దినములు లేక వారములు మనస్సును ఉంచుము. దేవుడు మీతో మాట్లాడుటకు వ్యక్తిగతముగా ఆయనకు మొఱ్ఱపెట్టుము. మీరు ఏమి చేయాలని దేవుడు కోరుకొనుచున్నాడో ఆయన దానిని మీకు బయలుపరచనిమ్ము. దీనిని గురించి ఒక స్పష్టత మీకు వచ్చేంతవరకు ఉపవాసముండి ప్రార్థనచేయుము. ఏలయనగా మీకు కలతను తీసుకొనిరావడానికి సాతాను ఎదురుచూచుచున్నాడు. లేక వాడు ఇప్పటికే మీ జీవితములో కలతలను నాటియున్నాడు. నా ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా, మనము ఇప్పుడే కేంద్రీకరించవలసిన అవసరము ఉన్నది.

మన జీవితములపట్ల దేవుడు కలిగియున్న దేవుని ప్రణాళిక మరియు ఉద్దేశమునుండి తప్పిపోవద్దండి, ప్రత్యేకముగా ఈ చివరి దినములలో మనము ఎవరము ఈ విధముగా జీవించకూడదు అని నేను మీ అందరికొరకు నిజముగా ప్రార్థించుచున్నాను. దేవుని చిత్తమును మనము నెరవేర్చకపోతే, సాతాను చిత్తమును నెరవేర్చుచున్నామని జ్ఞాపకముంచు కొనుము.

ఈ కలత అనునది మన జీవితములలో ఎంత శక్తివంతమైనదో నేను మీకు తెలియజేయాలి అనుకొనుచున్నాను, ప్రత్యేకముగా మేము దేవునిని ప్రేమించుచున్నాము అని చెప్పేవారి జీవితములలో. బైబిల్ సెలవిచ్చునదేమనగా దేవుడు ఇశ్రాయేలీయులను ఆశీర్వదించాలని కోరుకున్నాడు. ఎవరు వారిని శపించలేరు. ఎటువంటి అంధకారశక్తియు, మంత్రము లేక చెడు అను మొదలగునవి దేవుని పిల్లలకు వ్యతిరేకముగా పనిచేయలేవు, దేవుని పిల్లలలో మీరు మేము కూడ ఉన్నాము. అయితే గందరగోళము, కలత మరియు నాశనము మన జీవితములకు తీసుకొనివచ్చేది ఏదో ఒకటి యున్నది మరియు అవి మన జీవితములలో సంభవించునట్లు అనుమతించేది మనమే.

దీనిని మనము దేవుని వాక్యమునుండి చూద్దాము. మోయాబు రాజు ఇశ్రాయేలీయులను శపించుటకు కోరుకొనినప్పుడు, అతడు బిలాము వచ్చి ఇశ్రాయేలీయులను శపించుమని కోరుకున్నాడు. బాలాము దేవుని ప్రజలను శపించుటకు కష్టపడి ప్రతిసారి దేవుని ప్రజలను ఆశీర్వదించుటకు కోరుకున్నాడు. కాబట్టి మోయాబు రాజైన బాలాకు ఎంతగానో నిరుత్సాహపడ్డాడు మరియు కోపపడి కలత చెందాడు.

...... తరువాయి భాగము 9వ పేజిలో

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **“ECHO OF HIS CALL EDUCATIONAL TRUST”** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## మన కోరికలను తీర్చు ప్రభువు! THE LORD WHO GRANTS OUR DESIRES!

**మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయా సంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే. ఫిలిప్పీ....2 : 13.**

నేను 18 సంవత్సరముల వయస్సు గలవాడనై యున్నప్పుడు, నా తండ్రిని, అతని సోదరులను మరియు వారి కుటుంబ సభ్యులను పాట పాడుచు దేవుని క్రమముగా ఆరాధించడమును చూచి వారికి ఏదో ఒక విధముగా సహాయము చేసేవాడను. హార్మోనియమ్ వంటి సంగీత సాధనములను వాయించుటకు కూడ నేను నేర్చుకొన్నాను.



నా చేత ప్రారంభించబడి నడిపించ బడుచున్న గుడ్‌న్యూస్ ప్రేయర్ బ్యాండ్ అను టీమ్ ద్వార, మేము గాయకుల బృందమును మరియు వాయిద్యము లను వాయించుటకు సంగీతకారులను నియమించాము. అనేక గ్రామములలో యేసుక్రీస్తును గూర్చిన సువార్తను వ్యాపింపజేయుటకు దేవుడు నాకు సహాయమును చేశాడు. ఒక గుంపుగా మేము దేవుని వర్తమానములను, సాక్ష్యములను ఇతరులతో పంచుకొనుచు పాటలు పాడుచు ఉంటిమి. ఈ గ్రూపులో ప్రాముఖ్యమైన వ్యక్తులు ఎవరనగా, సహోదరులు. వెస్లీ దేవదాసన్ (ప్రస్తుతము హెరాల్డ్ ఆఫ్ హిజ్ కమింగ్), రెవ. ఎ. సెల్వరాజ్ (ప్రస్తుతము సి.యస్.ఐ మిషనరీ, పాస్టర్), రెవ. జాన్‌రోజ్ కమలమ్ (ప్రస్తుతము సి.యస్.ఐ. మధురై సీనియర్ పాస్టర్), వయోలిన్‌ను వాయించు సహోదరుడు. డేవిడ్ రెజినాల్డ్ (టీచర్), రెవ. పౌలస్ (సి.యస్.ఐ పాస్టర్) శ్రీ. జయచంద్రన్ (ఎ.ఓ. జి పాస్టర్) మరియు శ్రీ. జెయానంద పాల్‌మోని (టీచర్).

నేను పెద్దదైనటువంటి మరియు బరువైనటువంటి హార్మోనియమ్‌ను నా భుజములమీద మోసుకొని గ్రామములకు, మార్కెట్ స్థలములకు మరియు దారి ప్రక్కన ఉన్నటువంటి స్థలములకు వెళ్లుచు ఉండేవాడను. నేను పాటలు పాడుచు, నా సాక్ష్యమును చెప్పుచు అటువంటి ప్రదేశములలో దేవుని వాక్యమును చెప్పుచు ఉండేవాడిని. నేను వేల సువార్త కరపత్రికలను పంచిపెట్టాను. నేను వీటన్నిటిని హృదయపూర్వకముగా మరియు సంతోషముగా చేశాను. అనేక మైళ్లు హార్మోనియమును మోసుకొనుచు నేను ఒంటరిగా నడిచాను మరియు మన ప్రభువైన యేసుక్రీస్తును గురించి వారి విశ్వాసమును ఏ మాత్రము పట్టించుకొనక అన్ని విధములైన ప్రజలకు సువార్త ప్రకటించుచుంటిని.

నేను బాలుడుగా ఉన్నప్పుడు నేను ఎక్కడికైతే వెళ్లి హార్మోనియమ్‌ను వాయిస్తు క్రైస్తవ పాటలు పాడిన స్థలమును ఈ రోజు నేను దర్శించినప్పుడు ఆశ్చర్యమునకు గురియయ్యాను. నేను ఎక్కడైతే సువార్త ప్రకటించానో మరియు ఎక్కడైతే సువార్త కరపత్రికలు పంచిపెట్టానో అక్కడ నేను అనేక సంఘములను మరియు విస్తారమైన సంఖ్యలో క్రైస్తవులను చూడగలిగాను. సమాజములో నాకు ఎటువంటి అర్హ త లేక స్థాయి లేదని ప్రజలు నన్ను అపహసించిన దినములను నేను జ్ఞాపకము చేసుకున్నాను.

దినములు గడచాయి. దేవుడు నన్ను క్రమక్రమముగా లేవనెత్తాడు. ఆయన నన్ను దైవజ్ఞానము, ప్రజల సహకారము మరియు ఆర్థిక సహకారముతో ఆశీర్వదించాడు. దేవుడు అక్కోర్డియన్ అనే సంగీత సాధనమును అనగా ఆ దినములలో చాల ఖరీదైన వాయిద్యమును నాకు ఇచ్చాడు. ఈ సాధనమును కొనుక్కొనుటకు నా దగ్గర డబ్బు లేకపోయినప్పటికి, నా స్నేహితులలో ఒకరు శ్రీ. యమ్. పద్మనాభన్ (వాందవాసి) తన భార్యయొక్క తాళిని తాకట్టు పెట్టి ఆ సంగీత వాయిద్యమును కొనుక్కోవడానికి నాకు ధనమును ఇచ్చాడు. నా స్వంత చిన్న తమ్ముడు, శ్రీ. యస్. బిజిలి సామ్‌రాజ్ కూడ ఈ విషయములో సహాయము చేశాడు.

ఇట్లు, నేను టెలివిజన్ ద్వారా ప్రస్తుతము యూట్యూబ్ చానెల్ ద్వార ప్రభువు వాక్యమును ప్రకటించుటకు నా ప్రభువు సహాయమును చేశాడు. నా వర్తమానములు తమిళము, ఇంగ్లీషు, హిందీ, మరియు తెలుగు భాషలలో వస్తున్నాయి. దేవుడు అనేక గాయకులను మరియు సంగీత సాధనములను నాకు సహకారముగా ఇచ్చాడు. దేవుడు నన్ను అంగీకరించి నన్ను ఎత్తిపట్టుకొనుటకు ప్రధాన కార్యాలయములోని సంఘమును నాకు ఇచ్చాడు మరియు ప్రభువైన యేసుక్రీస్తు నాకు శాఖ సంఘములు మరియు నా పరిచర్యలో అనేకమంది సహకారులను అనుగ్రహించాడు.

ప్రియమైన చదువరులారా, మీరు కూడ దేవుని కొరకు ఏదో ఒకటి చేయాలని కోరుకొనుచున్నట్లుగా నేను నిశ్చయత కలిగియున్నాను. దానిని వెంటనే చేయుటకు ప్రారంభము చేయుము. మీకు ప్రజల మరియు ఆర్థిక సహకారము లేకపోయి ఉండవచ్చును. మీకు మనస్సు ఉంటే మార్గము ఉంటుంది! ఆలస్యము చేయవద్దు! ఈ రోజే దానిని ప్రారంభము చేయుము! ఇప్పుడే ప్రారంభము చేయుము!!

మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే. (ఫిలిప్పీ....2 : 13).

7 వ పేజి తరువాయి భాగము....

తుదకు, బాలాము ఒక సలహాను ఇచ్చాడు. వీరు దేవుని ప్రజలు అని అతడు సెలవిచ్చాడు. వీరిని ఆశీర్వదించుట అనేది ఆయన కోరిక. కాబట్టి వారిని శపించుట లేక నాశనము చేయుట అనేది ఎంతమాత్రమును జరుగదు. అయితే వారిని పాడుచేయుటకు ఒక మార్గము ఉన్నది. అదేమనగా కలతను వారి జీవితములో తీసుకొని వచ్చుట.... వారు చేసే పనుల వలన దేవునికి కోపము వచ్చి ఆయనే వారిని నాశనము చేయును.

ఇదిగో బిలాము మాటనుబట్టి పెయోరు విషయములో ఇశ్రాయేలీయులచేత యెహో వామీద తిరుగుబాటు చేయించిన వారు వీరు కారా? అందుచేత యెహోవా సమాజములో తెగులు పుట్టియుండెను గదా (సంఖ్యా..... 31 : 16).

మోయాబు స్త్రీలను ఇశ్రాయేలీయుల దగ్గరకు పంపించుట బిలాము యొక్క సలహాయై యున్నది. అప్పుడు వారు లైంగిక సంబంధమైన కోరికలను ఇశ్రాయేలీయులలోని పురుషులకు పుట్టిస్తారు. అయితే ఇశ్రాయేలీయులు మోయాబు స్త్రీలతో కలసి వారి దేవతలను ఆరాధించాలి. వారి దేవత బయలు పెయోరు లేక ప్రవేశమునకు ప్రభువు, ఇశ్రాయేలీయులలోని పురుషులు మోయాబు స్త్రీల దేవతలను ఆరాధించుటకు సిద్ధముగా ఉన్నట్లయితే స్త్రీలు వారితో శయనించుటకు అంగీకరించుదురు.

ఇశ్రాయేలీయులలోని పురుషుల బలహీనతలను బిలాము ఎరిగినవాడు అంతేకాకుండ ఇశ్రాయేలీయులలోని పురుషులు దేవుడిని కాకుండ ఇతరులను ఆరాధిస్తే ఆయన ఏ విధముగా స్పందిస్తాడో కూడ ఎరిగినవాడు. ఆయన రోషముగల దేవుడు, దహించు అగ్ని. తనను కాకుండ ఇతర దేవతలను ఆరాధించుటను ఎంతమాత్రము ఒప్పుకొననివాడు లేక ఆయనను కాకుండ ఇతర దేనినైనా ఆయన స్థానములో ఉంచుటను ఆయన ఎంతమాత్రము ఓర్చుకొననివాడు. కాబట్టి బిలాము యొక్క ఆలోచన కలతను తీసుకొనివచ్చుట, అది దేవుని చిత్తమునుండి వారిని దూరము చేయుటయే కాదు అయితే దేవుని కోపము వారిమీదికి వచ్చునట్లు చేయుటయే.

ప్రియమైన స్నేహితులారా, ఏ పరిస్థితి ద్వార మీరు వెళ్లుచున్నారో నేనెరుగను, లేక మీ జీవిత ప్రయాణములో మీరు ఎక్కడ ఉన్నారు? మీ జీవితములోని కలతలను గురించి జాగ్రత్తగా ఉండుము. అది ఎల్లప్పుడు మీ కన్నులకు రమ్యమైనదిగా, అందమైనదిగా కనిపించవచ్చును, అది మీ హృదయమునకు ఆనందమును తీసుకొనివచ్చేదిగా ఉండవచ్చును. అయితే దేవుడు మీ జీవితములో ఏది ఉద్దేశించాడో దానిని కోల్పోయేటట్లుగా చేస్తున్నట్లయితే దానినుండి దూరముగా పొమ్ము! మీకు బలమును ఇచ్చునట్లు దేవుని ప్రార్థించుము.

ప్రత్యేకముగా యౌవనస్థులు, వివాహ విషయానికి వచ్చేటప్పటికి, చాలా జాగ్రత్తగా ఉండుము. వివాహము అనునది ఆత్మను రక్షించుట అనేది కాదు. అవిశ్వాసులతో జోడుగా ఉండవద్దు. మీ భాగస్వామితో మీ విశ్వాసము మరియు మీ ప్రణాళిక అనునది సరిపోవాలి. లేకపోతే అది జీవితాంతపు సమస్యగా ఉంటుంది.

ఈ సమాచారమును చదువుచున్న ప్రతి ఒక్కరికి దేవుడు సహాయము చేయునుగాక మరియు మన కలతలను గుర్తించి వాటిని విడిచిపెట్టి దూరముగా వెళ్లునట్లు మనకు సహాయము చేయునుగాక అప్పుడు మనము మన జీవితములో నూతన కాలమును కౌగలించుకొనవచ్చును. విడిచిపెట్టుట అనే దానిని నిలిపి ముందుకు వెళ్లుటకు ప్రారంభము చేయుము!

మీరు అడుగుదాని కంటే మరియు ఊహించుదానికంటే ఎక్కువగా దేవుడు మీ జీవితములో చేయును. నూతన కాలమును కౌగలించుకొనుము. దేవుడు మిమ్ములందరిని ఆశీర్వదించునుగాక!

*******

## దయచేసి మాకొరకు ప్రార్థించుము

ప్రతిధ్వనించుపిలుపు మాసపత్రికను శ్రీలంకదేశమునకు సిన్హలా భాషలో ప్రతి నెల పంపించుటకు తపాలా కార్యాలయమునకు సంబంధించి ఒక కాపీకి 31 రూపాయల అధిక ఖర్చు అవుతున్న కారణమున, శ్రీలంకలోనే ప్రతిధ్వనించు పిలుపు సిన్హలా మాసపత్రికకు సంబంధించిన కాపీలను తీసుకొనుటకు మరియు అక్కడే స్థానికముగా వాటిని పంపిణీ చేయుటకు దేవుడు మార్గము తెరచులాగున మేము ప్రార్థన చేయుచున్నాము. దయచేసి దీనికొరకు ప్రార్థన చేయుము.

- సంపాదకుడు.

## వేదాంత దూరవిద్య


అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించు నుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.



**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in


ప్రియమైన చదువరులారా!

దయచేసి క్రిందఉన్నవాటిని చెక్‌చేసి మరియు టిక్‌చేసి మాకు పంపించుము.

ప్రతిధ్వనించుపిలుపు నుండి మీరు ఒక బహుమతిని పొందుకుంటారు!

1. ఈ రోజు మీరు ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యకొరకు ప్రార్థించారా? అవును.............. కాదు..........
2. ప్రతిధ్వనించుపిలుపును నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకొనుచున్నారా? అవును...... కాదు....
3. ప్రతిధ్వనించుపిలుపు పత్రికను చదువుటకొరకు మీరు కొంతమంది చదువరులను సంపాదిస్తారా? (దీని కొరకు ధనమును సేకరించవలసిన అవసరము లేదు) అవును...... కాదు.....
4. ఏ విషయమును మీరు ఇష్టపడుచున్నారు? ముఖ్యమైన ఆర్టికల్ (వర్తమానము)...... లేక సంపాదకీయము......... లేక అగాధము నుండి ఉన్నత స్థితిలోనికి.........
5. మా వాట్సాప్ నంబర్‌ను మీరు మీ మొబైల్‌నందు ఉంచుకున్నారా? అవును...... కాదు......
6. ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్‌ను మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్నారా? అవును..... కాదు.....
7. మా యూట్యూబ్ ఛానెల్‌నందు మీరు వర్తమానములను చూచుచున్నారా? అవును..... కాదు........
8. మీరు మా యూట్యూబ్ ఛానెల్ నందు ఇంగ్లీషు, హిందీ, తమిళము మరియు తెలుగు 5 నిమిషముల వర్తమానములను చూచుచున్నారా? అవును...... కాదు.......

ఖాళీలను పూరించి ఈ భాగమును కట్‌చేసి దయచేసి మీరు మాకు పంపించండి. మీరు మా నుండి బహుమతిని పొందుకుంటారు!

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

**E.mail : sam@echoofhiscall.org**

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-    జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/21-23
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th JUNE, 2023

If un-delivered please return to:

**ECHO OF HIS CALL (TELUGU)**
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

***JESUS LOVES YOU!***

**To**

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**